ఆడబిడ్డకు అక్షరాన్ని పరిచయం చేసిన పూలే

- సావిత్రీ బాయి పూలే 193వ జయంతి
- జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం
- కలెక్టర్ రాహుల్ రాజ్
- పూలే ఆదర్శప్రాయురాలు: ఎమ్మెల్యే


మెదక్ కలెక్టరేట్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ రాహుల్‌రాజ్, జిల్లా అధికారులు

మెదక్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): మహిళల అభ్యున్నతికి కృషి చేస్తేనే సావిత్రీబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శుక్రవారం పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో పూలే 193వ జయంతిని నిర్వహించారు. సావిత్రీబాయి పూలే చిత్రపటానికి కలెక్టర్, అదనపు కలెక్టర్ నగేశ్, అధికారులు నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఈవో రాధాకిషన్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీపీవో యాదయ్య, ముఖ్య ప్రణాళిక అధికారి బద్రీనాథ్, డీఎస్‌వో రాజిరెడ్డి, యువజన క్రీడల నిర్వహణ అధికారి నాగరాజు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. మెదక్ విద్యుత్ కార్యాలయంలో పూలే జయంతి సందర్భంగా విద్యుత్ శాఖ జిల్లా అధికారి శంకర్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు.

పూలే ఆదర్శప్రాయురాలు: ఎమ్మెల్యే

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 3: ఆడబిడ్డలకు అక్షరాన్ని పరిచయం చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. టీఎన్జీవో భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నోముల శ్రీకాంత్ అధ్యక్షతన, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

చేగుంటలో..

చేగుంట, జనవరి 3: చేగుంటలోని ఆదర్శ పాఠశాలలో మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు.

నిజాంపేటలో..

నిజాంపేట, జనవరి 3: నిజాంపేట వద్ద దళిత, బహుజన సంఘాల నాయకులు సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రామాయంపేటలో..

రామాయంపేట, జనవరి 3: స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలేనని పూలే ఉమ్మడి మెదక్ జిల్లా సంఘం అధ్యక్షురాలు పోచమ్మల అశ్విని, పీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు, జైభీమ్ సంఘం జిల్లా అధ్యక్షుడు, విజిలెన్స్ కమిటీ జిల్లా మెంబర్ పాతూరి రాజు, ఎంపీపీ రమేశ్‌రెడ్డి పేర్కొన్నారు. పూలే దంపతుల విగ్రహాలకు నివాళులర్పించారు. రామాయంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం విజయ నిర్మల ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట, జనవరి 3: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఉపాధ్యాయులను సన్మానించారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్, జనవరి 3: మండలంలోని బ్రాహ్మణపల్లి జడ్పీ హెచ్ఎస్‌లో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

మహిళల అక్షరాస్యతే...పూలే ఆశయం

వెల్దుర్తి, జనవరి 3: మహిళల సంపూర్ణ అక్షరాస్యతే సావిత్రీబాయి పూలే ఆశయమని వెల్దుర్తి, మాసాయిపేట ఎంఈవోలు యాదగిరి, లీలావతి అన్నారు. సావిత్రీ భాయి పూలే జయంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మండలాల్లోని అన్ని పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు.

టేక్మాల్‌లో..

టేక్మాల్, జనవరి 3: సావిత్రీబాయి పూలే జయంతిని టేక్మాల్‌లోని ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పెద్దశంకరంపేటలో..

పెద్దశంకరంపేట, జనవరి 3: సావిత్రీబాయి పూలె సేవలు చిరస్మరణీయమని ఎంఈవో వెంకటేశం అన్నారు. పూలె జయంతి సందర్భంగా చిత్రపటానికి నివాళులర్పించారు.


రామాయంపేటలో సావిత్రిబాయిపూలే దంపతులకు నివాళులర్పిస్తున్న వివిధ సంఘాల నాయకులు


చేగుంట: చేగుంట జిల్లా పరిషత్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులుకు సన్మానం

నర్సాపూర్: బ్రాహ్మణపల్లి జడ్పీహెచ్ఎస్‌లో మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న తోటి ఉపాధ్యాయులు

కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 3: నూతన సంవత్సరం పురస్కరించుకొని హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, ఆంజనేయులు, ఆర్‌కే శ్రీనివాస్, గడ్డమీది కృష్ణాగౌడ్, జయరాజ్, ప్రభురెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు మధు, సాయిలు, రాజు, సతీశ్, వేణు, కిరణ్, అరుణ్, రంజిత్ తదితరులతో శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లాను అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలపాలి

కలెక్టర్‌ను కలిసిన ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు బొకే అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా ఉద్యోగులు

- కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్, జనవరి 3 (నమస్తే తెలంగాణ): నూతన సంవత్సరంలో జిల్లాను అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలపాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ మహేందర్, డీఆర్‌వో భుజంగరావు, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీఏ పీడీ శ్రీనివాసరావు, డీపీవో యాదయ్య, ఆర్డీవోలు నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, కలెక్టరేట్ సూపరింటెండెంట్, జిల్లా అధికారులు, టీజీవోస్, టీఎన్జీవోస్ నాయకులు రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

మాజీ మంత్రిని కలిసిన ఆలయ చైర్మన్

చేగుంట, జనవరి 3: హైదరాబాద్‌లోని మాజీ మంత్రి హరీశ్‌రావు నివాసంలో కర్నాల్‌పల్లి ఎలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ జనగామ రాములుగౌడ్, ఆయనను మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి

చిన్నశంకరంపేట, జనవరి 3: గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మీప్రవీణ్ తెలిపారు. శుక్రవారం మండలంలోని గజగట్లపల్లిలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో అవసరమున్న చోట మురుగు కాల్వలు, సీసీ రోడ్లను నిర్మించాలని తీర్మానించారు. తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు.

పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

టేక్మాల్/నిజాంపేట, జనవరి 3: మండలంలోని పాల్వంచ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. నిజాంపేట మండలంలోని నందిగామలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని వెటర్నరీ డాక్టర్ మౌనిక ప్రారంభించారు. దూడలకు నట్టల మందు వేయించాలని సూచించారు. వైద్య శిబిరంలో 26 దూడలకు నట్టల మందు, 16 గేదెలకు గర్భకోశ చికిత్సలు, 8 పశువులకు సాధారణ చికిత్సలు చేసినట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★Siddipet Town 150 yards Plot Sale: Near Govt. Degree College in Prashant Nagar Colony, Opposite Adarsha Vidhyaniketan School. 9396677876. NT-338994

పాస్‌పోర్ట్ పోయినది

★SANKATI RAMCHANDRAM, S/o. Laxmaiah, H.No. 2-79, (Vi) Jakkapoor, (Md) Narayanraopet, Dist: Siddipet అను నాకు సంబంధించిన పాస్‌పోర్ట్ నెం: X0569581 జక్కాపూర్ నుండి చిన్నకోడూర్ వెళ్లే రోడ్ మార్గంలో పోయినది. ఎవరికైనా దొరికినచో, క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు: SANKATI RAMACHANDRAM, Cell: 7997473031. NT-315735

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

శివ్వంపేట, జనవరి 3 : మండలంలోని మగ్దుంపూర్ మాజీ సర్పంచ్ సోము అశోక్ తండ్రి సోము చంద్రయ్య శుక్రవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రమణగౌడ్ తో కలిసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. చంద్రయ్యకు నివాళులర్పించి, అశోక్ కుటుంబాన్ని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశ్ గుప్తా, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీ కోప్షన్ సభ్యుడు మన్సూర్, దొంతి గ్రామ కమిటీ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, కత్తి శ్రీనివాస్, గిరిబాబు, సాబేర్, మహమ్మద్ కైఫ్ తదితరులు ఉన్నారు.

సేవా పతకాలకు పలువురు ఎంపిక

జిల్లాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులతో ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, జనవరి 3: పోలీస్ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి తెలంగాణ మహోన్నత సేవా పతకాలకు పలువురు అధికారులు జిల్లా నుంచి ఎంపికైనట్లు శుక్రవారం ప్రకటనలో ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి తెలిపారు. జిలాలో తూప్రాన్ డీఎస్పీ ఎస్.వెంకట్‌రెడ్డికి ఉత్తమ సేవా పతకం, మరో 14 మందికి సేవా పతకాలు అందజేశారు. పి.పోయచ్చ ఎస్సై రేగోడ్ పోలీస్ స్టేషన్, బి.అశోక్ ఏఎస్సై రేగోడ్, వై.పెంటప్ప ఏఎస్సై అల్లాదుర్గం, పి.దేవిదాస్ ఏఎస్సై అల్లాదుర్గం, కె.శివకుమార్ ఏఆర్ ఎస్సై డీఏఆర్ మెదక్, జమీల్ అబ్దుల్లా ఏఆర్ఎస్సై డీఏఆర్ మెదక్, జె.లక్ష్మీనారాయణ ఏఆర్ఎస్సై డీఏఆర్, జె.రామానుజన్‌రెడ్డి ఏఆర్‌హెచ్‌సీ డీఏఆర్, బి.కిష్టయ్య ఏఆర్‌హెచ్‌సీ డీఏఆర్, ఎంబా జాఫర్ ఏఆర్ హెచ్‌సీ డీఏఆర్, కె.చంద్రప్ప ఏఆర్‌హెచ్‌సీ డీఏఆర్, జి.యాదగిరి ఏఆర్‌హెచ్‌సీ డీఏఆర్ మెదక్, భూమయ్య ఏఆర్‌హెచ్‌సీ డీఏఆర్ మెదక్, కె.కృష్ణారెడ్డి హెచ్‌సీ సీసీఎస్ ఉన్నారు.

కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసిన టీఎన్జీవోలు

కలెక్టర్‌ను సన్మానిస్తున్న టీఎన్జీవో ఉద్యోగులు

మెదక్, జనవరి 3(నమస్తే తెలంగాణ) : నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శుక్రవారం సమీకృత కార్యాలయ సముదాయంలో కలెక్టర్ రాహుల్ రాజ్‌ను టీఎన్జీవోల జిల్లా అధ్యక్షుడు దొంత నరేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్, సహ అధ్యక్షుడు ఎండీ ఇక్బాల్ పాషా, కోశాధికారి మాణిక్యాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు ఎండీ ఫజాలుద్దీన్, కోటి రఘునాథ రావు, నర్సాపూర్ యూనిట్ అధ్యక్షుడు శేషాచారి, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్ ఉన్నారు.

రామాయంపేటలో అర్చరీ శిక్షణ

రామాయంపేట, జనవరి 3: రామాయంపేటలోని ప్రభుత్వ కళాశాల గ్రౌండ్‌లో అర్చరీలో ఉచితంగా శిక్షణనిస్తున్నట్లు అర్చరీ కోచ్ బొంతల సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం కళాశాలలో పట్టణవాసులకు ఉచిత శిక్షణను ప్రారంభించారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వే 90 శాతం పూర్తి

చిలిపిచెడ్, జనవరి 3: నర్సాపూర్ డివిజన్ వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే 90 శాతం పూర్తి చేసినట్లు డీఎల్‌పీవో సాయిబాబా తెలిపారు. శుక్రవారం చిలిపిచెడ్ మండలంలోని చండూర్ గ్రామంలో కొనసాగుతున్న సర్వేను ఎంపీడీవో ఆనంద్‌తో కలిసి పరిశీలించారు. ఆయన వెంట ఎంపీవో శరత్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి జితేందర్, ఆనంద్, సిలివేరు వెంకటేశ్వర్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

భూసర్వేకు సహకరించాలి

క్షేత్రస్థాయి సర్వేనిర్వహించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకుంటాం: ఎంపీ రఘునందన్‌రావు

మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్‌రావు

మెదక్, జనవరి3 (నమస్తే తెలంగాణ): రామాయంపేట బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూనిర్వాసితులకు వాస్తవాలు వివరించాలని క్షేత్రస్థాయి సర్వేతో నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జాతీయ రహదారి 76 మెదక్ టూ సిద్దిపేట 69 కిలోమీటర్ల బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులతో ఎంపీ, ఎమ్మెల్యే రోహిత్‌రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ నగేశ్, నేషనల్ హైవే ఈఈ బలరామకృష్ణ సమావేశం నిర్వహించారు. రామాయంపేట మున్సిపాలిటీలో 2.65 కిలోమీటర్ల బైపాస్ రోడ్డు నిర్మాణంలో భూ నిర్వాసితుల విజ్ఞప్తి మేరకు ఆర్డీవో, తహసీల్దార్ క్షేత్రస్థాయి సర్వేలతో చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో నిర్వాసితుల సమస్యలను కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ దృష్టికి తీసుకెళ్లామన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ భూ సర్వే లో నిబంధనలకు మేరకు రిజిస్ట్రేషన్ ధరలకు అనుగుణంగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రావు మాట్లాడుతూ బైపాస్ రోడ్డులో నిర్వాసితుల సమస్యలను తెలుసుకుని వారి కష్టాలు తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో డీఈ అన్నమయ్య, ఏఈ మురళీ కృష్ణ, రామాయంపేట తహసీల్దార్ రజని ఉన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటాం

కానిస్టేబుల్ దుర్గాపతి కుటుంబానికి చెక్కు అందజేస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

- ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

మెదక్ అర్బన్, జనవరి 3: మెదక్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన దుర్గాపతి కుటుంబానికి అండగా ఉంటామని ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కో ఆపరేటీవ్ సొసైటీ నుంచి రావాల్సిన రూ.16 లక్షలను ఆయన భార్యకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. దుర్గాపతి కుటుంబ ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేలా చూస్తామన్నారు. ఆయనతో పాటు జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, ఏవో మణి ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నిజాంపేట, జనవరి 3: మండలంలోని చల్మెడ గ్రామానికి చెందిన బెస్త అశోక్ (40) వారం రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రావు ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 వేలు శుక్రవారం అందజేశారు.

జర్నలిస్ట్ కుటుంబానికి..

నస్కల్ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ పాతూరి నర్సింహులు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి, కల్వకుంట మాజీ ఉపసర్పంచ్ నాగరాజుగౌడ్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.5 వేలను శుక్రవారం అందజేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

చేగుంట, జనవరి 3: చేగుంటకు చెందిన పగిడిమరి నర్సింహులు, ఉప్పరి చంద్రం మృతి చెందారు. బాధిత కుటుంబాలకు వాలీబాల్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు అయిత పరంజ్యోతి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

బీసీ మహాసభకు తరలివెళ్లిన నాయకులు

మనోహరాబాద్ మండలం నుంచి వెళ్తున్న బీసీ నాయకులు

మనోహరాబాద్, జనవరి 3: హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన బీసీ మహాసభకు మండలం నుంచి భారీ సంఖ్యలో బీసీ నాయకులు తరలివెళ్లారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలమైందని బీసీ సంఘాల నేతలు ఆరోపించారు. ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి నరేశ్ ముదిరాజ్, పంజా భిక్షపతి, భాస్కర్, రాజు, రామకృష్ణ, భాను, రాజు, ఆంజనేయులు, పాండు, రాజు, చంద్రం, కృష్ణ, ప్రశాంత్, నాగరాజు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ యాక్ట్స్‌పై అవగాహన అవసరం

మాట్లాడుతున్న జిల్లా జడ్జి లక్ష్మీశారద

మెదక్ అర్బన్, జనవరి 3: జిల్లా కోర్టులో లీగల్ సర్వీస్ యూనిట్ ఫర్ చిల్డ్రన్ స్కీమ్ ఓరియెంటేషన్ సెషన్‌ను జిల్లా జడ్జి పి.లక్ష్మీశారద శుక్రవారం ప్రారంభించారు. ప్యానెల్ న్యాయవాదులు, పారా లీగల్ వలంటీర్లకు వారి విధుల గురించి, చైల్డ్ యాక్ట్స్, మ్యారేజెస్, చైల్డ్ అభ్యూస్ అంశాలను తెలిపారు.

ధర లేక టమాట పంట దగ్ధం

టమాట పంటను దగ్ధం చేస్తున్న రైతులు

శివ్వంపేట, జనవరి 3: టమాటకు ధర లేక ఐదెకరాల పంటను దగ్ధం చేసిన ఘటన నవాబ్‌పేట గ్రామంలో జరిగింది. బాధిత రైతులు నల్ల హరిగౌడ్, నల్ల రవిగౌడ్ ఐదెకరాల్లో టమాట సాగుచేస్తున్నారు. 20 రోజులుగా టమాటకు ధర లేకపోవడంతో ఆవేదన చెందారు. లక్షల పెట్టుబడి పెట్టి పంట సాగుచేస్తే కూలిలు, ఆటో కిరాయికి కూడా సరిపోవడం లేదని వాపోయారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

చిలిపిచెడ్, జనవరి 3: నర్సాపూర్ నియోజకవర్గం ప్రజల కోసం బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అహర్నిశలు కష్టపడుతున్నారని మాజీ సర్పంచ్ అనంతరామాగౌడ్ అన్నారు. శుక్రవారం జగ్గంపేట గ్రామానికి చెందిన ఊషగౌని దివ్యకు రూ.22500, బొగ్గుల పెంటమ్మకు రూ.25500 సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పాండు మల్లేశం గౌడ్, శేకయ్య ఉన్నారు.

డీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

మెదక్‌రూరల్, జనవరి 3: డీసీసీబీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ ప్రణీత్‌నాయక్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మంబోజిపల్లి డీసీసీబీ బ్యాంకులో సొసైటీల అధ్యక్షులు మనోహర్, ప్రభాకర్, మల్లేశంగౌడ్‌తో కలిసి డైరీలు, క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ముమ్మరంగా సీసీరోడ్డు నిర్మాణ పనులు

నర్సాపూర్, జనవరి 3: నర్సాపూర్ మున్సిపల్ 15వ వార్డులో ముమ్మరంగా కొనసాగుతున్న సీసీ రోడ్డు, డ్రైనేజ్ పనులను కౌన్సిలర్ లలితా భిక్షపతి శుక్రవారం పరిశీలించారు.